18వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,5 జనవరి 2025



# రాజవొమ్మంగిలో బస్సు బీభత్సం, డ్రైవర్ చాకచక్యంతో తప్పిన పెను ప్రమాదం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : నర్సీపట్నం నుండి ఏలేశ్వరం వెళ్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు(ఏ పి 05జెడ్ 0066)రాజవొమ్మంగి వచ్చేసరికి బ్రేక్ ఫెయిల్యూర్ కావడంతో డ్రైవర్ చాక శక్యముగా వ్యవహరించి బస్సును అదుపు చేసి పెను ప్రమాదం నుంచి తప్పించారు. వివరాల్లోకి వెళ్తే ఏలేశ్వరం డిపో చెందిన ఆర్టీసీ బస్సుశనివారం ఉదయం 7:30 కు ఏలేశ్వరం నుండి బయలుదేరి ఉదయం 11:30 కు నర్సీపట్నం వెళ్ళింది. 11:30 కు నర్సీపట్నం నుండి బయలుదేరి ఏలేశ్వరం వస్తుండగా చింతలమ్మ ఘాట్ రోడ్డు వద్ద బస్సు ఆగిపోయింది. డ్రైవర్ సమాచారం మేరకు నర్సీపట్నం డిపో మెకానికర్లు తాత్కాలికంగా బస్సు రిపేర్ చేసి పంపడం జరిగింది. శరభవరం నుండి ముగ్గురు ప్రయాణికులతో వస్తున్న బస్సు సూరం పాలెం డౌన్ దిగేసరికి డ్రమ్ము పట్టేయడం గ్రామశివారు వెంకటేశ్వర థియేటర్ వరకు డ్రైవర్ బస్సుని నెమ్మదిగా నడుపుకుంటూ వచ్చారు. పరిస్థితిని ఏలేశ్వరం డిపోకు తెలియపరచగా వారి సూచన మేరకు డ్రైవర్ చిన్నపాటి మెకానిజం చేసి అక్కడి నుండి బస్సును స్టార్ట్ చేయగా బ్రేక్ పట్టకపోవడంతో డ్రైవర్ కండక్టర్లు బిగ్గరగా అరవడంతో స్థానికులు రాళ్లు కర్ర లు బస్ కు అడ్డంగా వేయడంతో నిలిచిపోయింది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి డ్రైవర్ 99 బిల్డింగ్స్ రోడ్డుకు బస్సుని మల్లించడంతో పెనుప్రమాదం తప్పింది. శనివారం వారపు సంత కావడంతో బస్టాండ్, అల్లూరి జంక్షన్ వద్ద జనాలు ఎక్కువగా ఉండడంతో బస్సు ఏలేశ్వరం వైపుకు వచ్చి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో కళాశాలలో డ్రాప్ అవుట్స్‌కు ఫుల్ స్టాప్..

- పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొనేందుకు విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ చదువు చాలా కీలకం..
- విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..
- కాకినాడ జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం..
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో కళాశాలలో డ్రాప్ అవుట్స్‌ను అరికట్టడంతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది వేసేందుకు గొప్ప అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం సామర్ల కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ షణ్మోహన్,పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల రాజప్ప, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, సామర్లకోట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,కుడా ఛైర్మన్ మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు వడ్డించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పాఠశాల విద్యార్థులతోపాటు ఇంటర్ విద్యార్థులకు ప్రాధాన్యతను ఇచ్చి నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందన్నారు.ఈ పథకం ద్వారా కళాశాలలో డ్రాప్‌అవుట్స్ అరికట్టడంతోపాటు ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది వేసేందుకు గొప్ప అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రధానంగా ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్నం సమయంలో హాజరుశాతం తక్కువగా ఉండడంతో విద్యార్థులు చదువులో వెనకబడిపోతున్నారన్నారు. దినిని అరికట్టేచర్యలో భాగంగాఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 5,798 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో గత నెలలో పాఠశాలలకు సంబంధించి తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో పని సమయాన్ని ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు పెంచడం జరిగిందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం కింద సుమారుగా రెండు లక్షల మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్స్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. అకడమిక్ గైడెన్స్, మోనిటరింగ్ సెల్‌ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల బోధన నాణ్యత ప్రమాణాలను పెంచడంతోపాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అంతర్గత మూల్యాంకనం నిర్వహించి పాఠాలు బోధించే ఉపాధ్యాయులకే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ చదువు చాలా కీలకమైనదని ఆయన తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది విద్యార్థులు చెడు సహవాసాలు చేసి మత్తు పదార్థాల బారిన పడి తమ భవిష్యత్తులను నాశనంచేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ కేసుల్లో విద్యార్థులు పేర్లు నమోదు అయితే ఆ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కఠినంగా శిక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్విని చేసుకుని తమ భవిష్యత్తులను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ఈసందర్భంగా విద్యార్థులకు సూచించారు.ఎమ్మెల్యే నిమ్మకాయల చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కునగల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. గత 2014-2019 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే కోనసీమ లోని నూతనంగా నిర్మించిన బ్రిడ్జికు డొక్కాసీతమ్మ పేరుపెట్టడం జరిగింద న్నారు. అదేవిధంగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహనీయురాలు డొక్కా సీతమ్మ సేవలను గుర్తించి పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ విద్యారంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలు జోలికి పోకుండా చదువుపైనే ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ఇందుకు తల్లి దండ్రులు,కళాశాల అధ్యాపకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి అలవాట్లు, క్రీడలు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సామర్లకోట జూనియర్ కళాశాలకు సంబంధించి శతాబ్దిఉత్సవాలు నిర్వహించు కోవడంతో పాటు భవిష్యత్తులో డిగ్రీ కళాశాలకు అప్గ్రేడ్ చేసేందుకు అవసరమైన సదుపా యాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.6కోట్లతో, మున్సిపల్ నిధులు రూ.4 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు సమకూర్చి పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తయితే సామర్లకోట, పెద్దాపురం పట్టణాల రూపురేఖలు మారిపోతాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రైవేటు విద్యారంగానికి దిటుగా ప్రభుత్వ అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు బోధన సిబ్బందిమరింతదృష్టి పెట్టి నూరు శాతం ఫలితాలు రాబట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప సూచించారు. కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధితో పాటు విద్యారంగం బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గతంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజనం అందించే వారిని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ పథకం కింద నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు అవకాశం ఉండటంతో పాటు విద్యార్థులు చదువుపై మరింత దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ గోకినా సునీత్రాదేవి, సామర్లకోట కమిషనర్ ఏ.శ్రీదేవి, డీఐఈవో జీ.నూకరాజు, ఏడీ వినయ్ మోహన్, మండల విద్యాశాఖ అధికారులు వై. శివరామకృష్ణ, పి.పుల్లయ్య ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం రాష్ట్రవ్యాప్తంగా శనివారం ప్రారంభించగా స్థానిక జూనియర్ కళాశాలలో ఈ పథకం వల్ల 149 మంది పేద విద్యార్థులకు ఆకలితీర్చడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. కళాశాల ప్రిన్సిపల్ ఆర్. శిరీష ఆధ్వర్యంలోస్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, ఎం ఈ ఓ 2 సూరయ్య రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం గోపాలకృష్ణడొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించారు. విద్యార్థులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరే శ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా పెద్ది రాజు మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు మధ్యాహ్నం బయటకు వెళ్లి భోజనం తినలేని పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంప్రవేశ పెట్టడం హర్షనీయమన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎక్కడ మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభించలేదని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం పథకాన్ని వైసిపి ప్రభుత్వం నిలిపి వేసిందని పెద్దిరాజు ఆరోపించారు.కూటమి ప్రభుత్వంరాష్ట్ర వ్యాప్తంగా 475 కళాశాలలో ఈ పథకం ప్రారంభించగా 4 లక్షల 48, 419 మంది విద్యార్థులకు భోజనం అందుతుందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ వెంకటలక్ష్మి, సర్పంచ్ రమణి కార్యక్రమం ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి వీరబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## ఆహుతులను అలరించిన వాద్య సమ్మేళనం



అనపర్తి, మేజర్ న్యూస్ : శ్రీ శారదా సంగీత కళా సమితి వారి 26వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అనపర్తికి చెందిన చిరంజీవి కౌశిత ఆరాధ్య స్వాగత నృత్యంతో ప్రారంభమై ఆహూతులను అలరించింది. చెన్నైకు చెందిన విద్వాన్ యూపీ రాజు, విదుషి యు నాగమణి మాండలిన్ వాద్య కచేరి నిర్వహించారు. వీరికి వాయిద్య సహకారం విద్వాన్ పారుపల్లి ఫల్గున్ మృదంగంపై, విద్వాన్ హరిబాబు ఘటంపై సహకరించారు. కచేరీ ఆద్యంతం సంగీత ప్రియులకు వీనుల విందు చేసింది. ఈ కార్యక్రమానికి మేడపాటి చెల్లారెడ్డి, తేతలి త్రినాధ రెడ్డి సంయుక్తంగా సౌజన్యం వహించగా, తాడి రామా చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా ఈ కార్యక్రమం నిలుస్తుందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమానంతరం కీర్తిశేషులు నల్లమిల్లి రామమోహన్ రెడ్డి,జయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రామచంద్రారెడ్డి, వెంకట మునీశ్వర్ రెడ్డి వితరణతో సభకు విచ్చేసిన అందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, సమితి సభ్యులు కర్రి వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, పాలి ఆంజనేయులు, కొవ్వూరి వెంకటరెడ్డి , ఎల్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా లూయి బ్రెయిలీ జయంతి





**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** ప్రపంచ లూయి బ్రెయిల్ యొక్క జయంతిని పురస్కరించుకొని,భవిత కేంద్రంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఐ ఈ ఆర్ టి సిబ్బంది శ్రీనివాస్, అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.పలువురు విభిన్న ప్రతిభవంతులు /అంధ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరైనారు.ముఖ్య అతిథి గా ప్రధానోపాధ్యాయుడు యన్. సింహాచలం విచ్చేసి,లూయి బ్రెయిలీ గురించి, వారు అందుల కొరకు కృషి చేసినరన్నారు, బ్రెయ్లి లిపి సమాకూర్చిన విధానం, మిలిటరీ దళనికి కూడా ఆలిపి ఉపయోగ పడిన విధానం గురించి వివరించారు. కుటుంబంలో పిల్లలు ఏదేని అంగవైకల్యంతో ఉంటే,వారిని ఇంటికే పరిమితం చేయ్యకుండా,అందుబాటులో ఉన్న ఇలాంటి భవిత /అందుల పాఠశాలలో చేర్పించాలన్నారు.అట్టి పిల్లలను చేర్పిస్తే వారికీ మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు,హెలెన్ కెల్లర్,లూయి బ్రెయిల్ మొదలగు వారు వైఖల్యాన్ని జయించి అనేకమందికి స్ఫూర్తి దాయకంగా నిలిచిన సంగతులపై అవగాహన పరచారు.లూయి బ్రెయిలీ దినోత్సవం పురస్కరించుకొని ఒక అంధ విద్యార్థిని పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కుమారి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించి, విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ దంపతులు భోజనం చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా ఈరోజు నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పథకం ఈ పథకం పెట్టడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులందరూ ఎటువంటి చెడు అలవాట్లకు లోనవ్వకుండా వారి ఉజ్వల భవిష్యత్ మంచిగా చదువుకోవాలని, సెల్‌ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, ఆదిలక్ష్మి , జనసేన నాయకులు జయరామ్, బాలయోగి, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజేంద్రస్వామి, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి

- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం-2025 కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** పది రోజులు పాటు జరిగే చేనేత వస్త్ర ప్రదర్శనను సందర్శించి చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. శనివారం కాకినాడ ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం-2025 కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్‌తో కలిసి ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధి ప్రాంతాల నుంచి స్టాల్స్ లో ప్రదర్శించిన చేనేత ఉత్పత్తులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, రాష్ట్ర పౌరసరాల సంస్థ చైర్మన్ పరిశీలించి వస్త్రాల వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులు మార్కెటింగ్ మరియు ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాకినాడ పట్టణంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శనలు రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వివిధ జిల్లాల చేనేత మరియు పట్టు వస్త్రాలతో పాటు తెలంగాణ, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన వస్త్రాలు మరియు హస్తకళల ఉత్పత్తులతో కూడిన 85 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చేనేత వస్త్రాలు, వివిధ హస్తకళల రకాలన్నీ ఈ వస్త్ర ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని కాకినాడ జిల్లా వాసులు ఈ చేనేత వస్త్ర ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పండుగ రోజుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ప్రజలు కుటుంబం సమేతంగా చేనేత వస్త్ర ప్రదర్శనను సందర్శించి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న చేనేత క్లస్టర్ల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కే.కన్నబాబు, ఆర్జేడి బి.ధనుంజయ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ సాయిబాబా, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.పెద్ద రాజు, ఇతర జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువు కోసమే కళాశాలకు రావాలి - జిల్లా కలెక్టర్


**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మంచి విద్యను అభ్యసించుట ద్వారా ఉన్నత శిఖరాలను చేరేందుకు విద్యార్థులు కృషి చేయాలని, అసాంఘిక కార్యకలాపాలకు బానిసలు కాకుండా చదువు కోసం మాత్రమే కళాశాలకు రావాలని జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సామర్లకోట జూనియర్ కళాశాలలో శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన పథకం ప్రారంభ సభలో కలెక్టర్ మాట్లాడారు. సామర్లకోట జూనియర్ కళాశాలలో గంజాయి విచ్చలవిడిగా ఉన్నట్లు ఆరోపణలు వినిపించడం సిగ్గుచేటు అంటూ కలెక్టర్ అన్నారు. మంచి విషయాల పట్ల అవగాహన కలిగి ఉంటూ, ఆటపాటలు చదువు కోసం మాత్రమే కళాశాలలో ఉండాలని కలెక్టర్ మోహన్ కోరారు. గంజాయి ఇతర వ్యవహారాల్లో ప్రమేయం ఉంటే నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు.కొందరు పనికిమాలిన విద్యార్థుల బ్యాచ్ కారణంగా మంచి విద్యార్థులు కూడా చెడిపోయే ప్రమాదం ఉందని,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గంజాయి కార్యకలాపాల్లో ఉండే విద్యార్థులను కళాశాల నుండి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ విద్యార్థులను హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి కంటే బాబు బడుగు శ్రీకాంత్ రాజా సూరిబాబు రాజు యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ బలుసు వాసు మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య పీ పుల్లయ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య పాల్గొన్నారు.


## గట్టుగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఈసిసి ఈ కార్యక్రమం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల గట్టు గూడెం అంగన్వాడి కేంద్రంలో ఈసీసి డే ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఐదు సంవత్సరాలు పిల్లల తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి సంభాషణ, మంచి అలవాట్లు, ఆటలు పాటలు, శాస్త్రీయ పరిజ్ఞానం మొదలైన కార్యక్రమాలు పిల్లలతో చేపించి పిల్లల తల్లులకు చూపించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రాధ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా ఫ్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత అతి ముఖ్యమైనదని, బాల్య ఆరంభ దశ పూర్వ ప్రాథమిక విద్య ఒకటి ఐసిడిఎస్ కు మూలస్తంభం లాంటిదని, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు వరకు అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించవలెను అని, అంగన్వాడి అమ్మ లాంటిదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడి టీచర్స్ పద్దం రమ్య, పి.వినయ్ కువ వారి,పి.కిరణ్మయి,జి.వెంకటమ్మ,కే.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల..





**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా సూచించారు. శనివారం ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే వరరుపుల సత్యప్రభ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభతో పాటు జనసేన ఇన్చార్జ్ వరుపుల తమ్మయబాబు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాలేజీ అధ్యాపక సిబ్బంది ఎమ్మెల్యే సత్యప్రభకు స్వాగతం పలికారు. విద్యార్థిని విద్యార్థులతో ఎమ్మెల్యే మమైకమయ్యారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులతో ఇష్ట గోష్టి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్యాహ్నం భోజన పథకాన్ని అందించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి నగర పంచాయతీ నాయకులు బొద్దిరెడ్డి గోపి మూది నారాయణస్వామి, మీసాల రాజు, బ్యాంకు రాజు, కోనాల వెంకటరమణ వాగురవి, రుచి రమేష్ బస్వా ప్రసాద్ మైరాల కనకారావు, పలివెల శ్రీనివాస్, చిక్కాల లక్ష్మణరావు, అనంతరపు రాజు పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
ఆదివారం,
5 జనవరి 2025


## శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట స్వామి దర్శనార్థం మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కుటుంబసమేతంగా సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

## బాలుర హై స్కూల్‌లో లూయి బ్రెయిల్ జయంతి




**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి లూయి బ్రెయిల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సహిత సమన్వాయ కర్త ఎం.వి.వి. సత్యరాయణ పేర్కొన్నారు. శనివారం రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో లూయి బ్రెయిల్ జయంతి కార్యక్రమాన్ని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కె.వీరభద్రరావు అధ్యక్షతన జరుగగా జెడ్పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాస్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. విశిష్టాతిథులుగా మండల విద్యాశాఖాధికారి నాగ కుమార్, ఎస్ఎంసి అధ్యక్షులు కోట సోమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ బ్రెయిల్ జీవితాన్ని ఆదర్శప్రాయంగా తీసుకుని నడుచుకోవాలని, అయన చేసిన సేవలను గుర్తు చేసారు. అలాగే చిత్రలేఖన పోటీలు నిర్వహించి అందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సావం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మశీ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్







కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు మొదటి సంవత్సరం ఎం.ఫార్మశీ మరియు బీ.ఫార్మశీ విద్యార్థులకు స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఫార్మశీ కోర్సుల విభాగాధిపతి డా.బి.భవానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగాను, గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డా.కె.పద్మప్రియ, కాకినాడ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు లు విచ్చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ మాట్లాడుతూ భారతదేశం భవిష్యత్తు విద్యా కేంద్రంగా అవతరించ నుందని, అందుకే ప్రపంచం అంతటా భారతదేశ విద్యార్థుల వైపు చూస్తోందన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంటూ మంచి పరిశోధనలు చేపట్టాలంటే దురలవాట్లకు దూరంగా ఉంటూ రోజూ సూర్యకాంతిని పొందాలని, పుస్తక పఠనం చేయాలని, ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల (స్మోకింగ్, ఆల్కహాల్, డ్రగ్స్)కు దూరంగా ఉండటంతో పాటు భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు అత్యుత్తమ ఆలోచనలతో ముందుకు సాగాల న్నారు. నూతన ఆవిష్కరణలతో కొత్త ఔషధాల అభివృద్ధి, ఉత్పత్తికి నెలవైన ఫార్మా రంగంలో అవకాశాలకు కొదవలేదన్నారు. జ్ఞానం ఎల్లప్పుడూ విస్తరిస్తుందని, దాని ద్వారా మనం నేర్చుకునే అంశాలపై పట్టు సాధించేలా చేస్తుందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా అన్ని సబ్జెక్టులను నేర్చుకుని వాటిపై పట్టు సాధిస్తే జీవితంలో విజేతలుగా నిలుస్తారన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండి కలలను కని లక్ష్యాన్ని ఛేధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సానుకూల మనస్తత్వంతో ముందుకు వెళితే విజయం దానంతట అదే చేరువ అవుతుందన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ వినూత్న ఆలోచనలతో సమాజానికి శ్రేయస్కరమైన ఔషదాలను రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే సంతోషంగా జీవించవచ్చునన్నారు. ఫార్మా రంగంలో తమ ఆలోచనలను పరిశోధనలుగా మలచి ఉత్తమ ఔషధాల రూపకల్పనకై కృషి చేయాలన్నారు. ప్రస్తుత తరుణంలో దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ ఔషధశాలగా భారతదేశం పేరొందిందన్నారు.

కోవిడ్ సమయంలో ఫార్మాసిస్టులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో విశిష్టమైన సేవలందించారన్నారు. ఫార్మాసిస్టులకు ఏ రంగంలో లేని డిమాండ్ ఉందని, అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్తుపై చక్కటి ప్రణాళికతో ముందుకు సాగేందుకు ఫార్మశీ రంగంలోని అన్ని సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఫార్మశీ అనేది ఒక గొప్ప వృత్తి అని, వృత్తిపరంగా మొదటిరోజులలో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎం.ఫార్మశీ, బీ.ఫార్మశీ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభం



**చింతూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే నడపబడుతున్న 498 ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. అందులో భాగంగానే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల చింతూరు నందు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జగన్నాథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం డే స్కాలర్ విద్యార్థుల పాలిట వరమని, ప్రతిఒక్క డేస్కాలర్ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తదనంతరం చింతూరు మండల విద్యాశాఖ అధికారి ఎంవివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోషకాహారం తీసుకున్న వారిలో ఆరోగ్యం బాగుం టుందని, ఆరోగ్యం బాగుంటేనే విద్యాభ్యాసం సజావుగా సాగు తుందని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఏవో రాజ్ కుమార్, టిడిపి, జనసేన మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారం ఐక్యతతోనే సాధ్యం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కార్మిక సమస్యల పరిష్కారం కార్మికుల ఐక్యతతోనే సాధ్యమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అన్నారు. సిఐటియు రంపచోడవరం జిల్లా నిర్మాణ వర్క్ షాప్ సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పరిష్కారం కార్మికుల ఐక్యతతోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కార్మికులకు ఇది చేస్తామని, అది చేస్తామని బూటకపు హామీలతో గద్దెనెక్కిన తర్వాత కార్మికుల సమస్యలు, కనీస వేతనాలు పెంచడంలో మొండి చేయి చూపిస్తున్నారని విమర్శించారు.

ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని న్యాయస్థానాలు చెపుతున్నప్పటికీ ప్రభుత్వాలు కనీస వేతనాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయిస్తూ కార్మికులపై నిర్బంధాలతో కార్మిక హక్కులను తుంగలో తొక్కుతున్నాయని విమర్శించారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులు పోరాడే హక్కును దూరం చేస్తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి కార్మికులందరూ సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట రామరాజు, బి.నిర్మల, జిల్లా నాయకులు కె.రాణి, కె.రామలక్ష్మి, కొమరం చెల్లాయమ్మ, పొడియం లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

– కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల కడుపును నింపిన డోక్క సీతమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని శనివారం కొవ్వూరు లోని ప్రభుత్వ బాలికల కళాశాల మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థినిలతో పాటు కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబంలో ఉన్న చిన్నారులు ఉత్తమ విద్యనభ్యసించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ కళాశాల ద్వారా ఉచిత విద్య నందించడం తోపాటు పుస్తకాలు యూనిఫాం లను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.

దానితోపాటు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించడం జరుగుతుందన్నారు. నాటి కాలంలో పేద ప్రజల కడుపు నింపిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరుతో పేద విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులను చదవాలని కోరారు . కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, టిడిపి నాయకులు సూర్యదేవర రంజిత్, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల బ్యాంకు ఖాతాలో నగదు జమ




**– హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు**
**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కృషి అభినందనీయం**

**చింతూరు, మేజర్ న్యూస్ :** పోలవరం నిర్వాసితులకు ఒకేరోజు సుమారు 815 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయడం తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన 6 నెలలు ఇవ్వడం హర్షించిదగ్గ విషయమని చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు హర్షం వ్యక్తం పరిచారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ మొట్ట మొదటి అసెంబ్లీ సమావేశంలో పోలవరం నిర్వాసితులు సమస్యలపై మాట్లాడడం జరగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకుని వచ్చి పోలవరం నిర్వాసితులకు బ్యాంకు ఖాతాలో జమ చేయడం ముంపు గ్రామాలలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ నాయకత్వంలో చింతూరు డివిజన్‌లో ఉన్న ముంపు గ్రామాల్లో ఇంటి విలువ, అర్ అండ్ అర్ ప్యాకేజీ, పునరావాస కాలనీ నిర్మాణం చెప్పడం జరగుతుంది అని టీడీపీ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి అన్నారు. బీజేపీ అధ్యక్షుడు దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జనసేన అధ్యక్షుడు మడివి రాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడంలో కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు ఆకోజు నూకచారి, మధుసూదన్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తుర్రం చిన్న ముత్తయ్య, తెలుగు యువత అధ్యక్షుడు గెడ్డం సురేష్ కుమార్ చౌదరి, సయ్యద్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో భోజన పథకం ప్రారంభం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం విద్యార్థులను కోరారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఏడు మండలాల్లో జూనియర్ కాలేజీలలో సుమారు 15 వేల మంది విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ భోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగపరుచుకొని అందరు విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అవి సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు పొందాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డొక్కా సీతమ్మ బ్రిటీష్ కాలంలో పేదవారికి ఎప్పటికప్పుడు భోజనాలు పెట్టేవారని, అదేవిధంగా ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరు పెట్టడం చాలా గొప్ప విషయమన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన బాలబాలికలకు రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు భోజన వసతి అమలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో ఏడు ప్రభుత్వ జూనియర్ కాలేజీ కలవని ప్రతి జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ప్రభుత్వ పని రోజులలో అమలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి ఏ చదువులు చదవాలో ఒక నిర్ణయం పెట్టుకోవాలని ఆ నిర్ణయం ప్రకారం చదవాలన్నారు. ఏజెన్సీలోని విద్యార్థులందరూ బాగా చదివి మంచి మార్కులతో పాసై పెద్ద ఉద్యోగాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి యమ్.రామకృష్ణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు, ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యన్. పద్మావతి రెడ్డి, ప్రభుత్వ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ డి. సుందర్ సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ భోజనం వడ్డించి విద్యార్థులతో భోజన చేయడం జరిగింది.

# జనజీవన స్రవంతిలోకి మావోయిస్టు మిలిషియా కమాండర్







చింతూరు, మేజర్ న్యూస్ : సిపిఐ మావోయిస్టు పార్టీ, సూర్పనగూడ మిలిషియా కమాండర్ అయిన తెల్లం బుద్ర (43) లొంగిపోయాడు. ఇతని వివరాలు ఎయస్‌పి పంకజ్ మీనా విలేఖరులకు వివరిస్తూ, చత్తీస్గఢ్ రాష్ట్రం, సుక్క జిల్లా, జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధి, చిమిలిపెంట గ్రామస్థుడని తెలిపారు. ఇతను సందేష్, (ఏసియం) వేగురుగొండ (ఎల్‌వోఎస్) కమాండర్ ప్రేరేపించడం ద్వారా 2010వ సంవత్సరంలో సూర్పనగూడ మిలీషియా సభ్యుడిగా నియమించబడ్డాడని తెలిపారు. 2012 వ సంవత్సరంలో జేగురుగొండ ( ఎల్‌వోఎస్) కమాండర్ అయిన సోడె లక్క, తెల్లం బుద్రను సూర్పనగూడ మిలిషియా కమాండర్‌గా నియమించాడు. ఇతనికి 2012వ సంవత్సరంలో 12 బోర్ ఆయుధమును కేటాయించారు. అప్పటినుండి ఇప్పటివరకు సూర్పనగుడ మిలిషియా కమాండర్‌గా పనిచేశాడు. 2022వ సంవత్సరం మే నెలలో, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని జేగురుగొండ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇతను పాల్గొన్నాడని, ఈ సంఘటనలో ముగ్గురు మావోయిస్టులు మరణించారని తెలిపారు.

మావోయిస్టులు మావోయిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలకు విసిగిపోయి, పార్టీలో పని చేసినప్పుడు మావోయిస్టు పార్టీకి చెందిన ఆదివాసియేతర నాయకుల నుండి వివక్షతకు గురై, మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం మరియు పార్టీ భావజాలం మీద భ్రమలు తొలిగిపోవడం, మావోయిస్టు పార్టీ కి పట్టున్న ప్రదేశాలలో పోలీసులు గస్తీ పెరగడం మరియు కొత్త పోలీస్ క్యాంప్‌లు పెట్టడం వల్ల స్వేచ్ఛగా తిరగలేక ప్రాణభయానికి గురికావడం, గిరిజన యువకుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మావోయిస్టు పార్టీ నాయకులు వారిని పార్టీలో చేర్చుకుంటున్నారని, అన్నింటిని మించి వీరు వారి యొక్క ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల గురించి తెలుసుకొని మావోయిస్టు పార్టీని వీడి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకోవడం జరిగి, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసుల అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకోవడం ద్వారా లొంగి పోయినట్లు తెలిపారు. లొంగిపోయిన బుద్రాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కావలసిన అన్ని పునరావాస చర్యలను అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టీ. దుర్గా ప్రసాద్, చింతూరు యస్ఐ పి.రమేష్, పి.దివాకర్, (అసిస్టెంట్ కమాండెంట్, ఈ కోయ్ 42), ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## భక్తజనంతో కిక్కిరిసిన వాడపల్లి దివ్య క్షేత్రం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** చందన స్వరూపుడు కొలువై ఉన్న కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం శనివారం అశేష భక్తజనంతో సోబిల్లింది. ఉదయం మూడు గంటలకు తిరుప్పావై సేవా కాలం తొలి హారతి కార్యక్రమంతో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు ఏకధాటిగా కొనసాగాయి. స్వామివారు దివ్యాలంకార శోభితుడై భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాల భోగం నివేదన తదితర కార్యక్రమాలు కన్నుల పండుగ జరిగాయి. తిరుమాడ వీధులన్నీ భక్త జనంతో కిక్కిరిసాయి. భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుని పులకించారు. రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, గుడివాడ, కాకినాడ, తుని, భీమవరం, నరసాపురం, రాజమహేంద్రవరం, ఏలేశ్వరం, గోకవరం, అమలాపురం తదితర ప్రాంతాల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. స్వామివారికి దివ్యదర్శనములు ద్వారా, వివిధ రుసుములు ద్వారా రూ.32 లక్షలు ఆదాయం సమకూరింది. ఆలయంలో విశాఖపట్నంకి చెందిన శ్రీ వేంకటేశ్వర కోలాట బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అందరినీ అలరించింది. ఏర్పాట్లను దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు పర్యవేక్షించారు.

## బాలలపై వేధింపులు ఫోక్సో చట్టంపై అవగాహన



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పోక్సో చట్టం 2012 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి సూచించారు. శనివారం ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన బాలలపై వేధింపులు పోక్సో చట్టం ఒకరోజు శిక్షణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ బాలికల వేధింపులు పై ఏర్పాటు చేసిన ప్రత్యేక చట్టమైన పోక్ షో 2012ను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారులు బూసరి అబ్బాయి, వరలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## డ్రైనేజి ఆక్రమణలను తొలగించిన మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** డ్రైనేజీ పూడుకుపోయి నీరు వెళ్లే మార్గం లేనందున, డ్రైనేజీ పునర్ నిర్మించడంలో భాగంగా పట్టణంలోని మెయిన్ రోడ్ నందు డ్రైనేజి ఆక్రమణలను తొలగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ తెలిపారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు లో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ మట్టితో పూడుకపోవడంతో మురుగునీరు వెళ్లేందుకు దారి లేకపోవడంతో పారిశుధ్య నిర్వహణ నేపథ్యంలో డ్రైనేజీ పూడికలు తీయించాలని షాపుల నిర్వాహకులకు ముందస్తు నోటీసులు జారీ చేసిన తగిన చర్యలు చేపట్టలేదు అన్నారు. పూ డికతీతలో భాగంగా డ్రైనేజీల ఆక్రమణలు తొలగించడం జరుగుతుందన్నారు. మిగిలిన షాపుల నిర్వాహకులు రెండు రోజుల సమయాన్ని ఇవ్వమని కోరడంతో వారికి సమయం ఇచ్చినట్లుగా తెలిపారు.

## కానూరు అంగన్వాడి కేంద్రంలో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం



పెరవలి, మేజర్ న్యూస్ : యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ అనేది భారతదేశం యొక్క అత్యంత సమగ్రమైన ప్రజారోగ్య కార్యక్రమాలలో ఒకటి అని ప్రతి సంవత్సరం లక్షలాది మంది నవజాత శిశువులు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రాణాలను రక్షించే వ్యాక్సిన్‌లను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఉంది అని కానూరు సర్పంచ్ భవాని మధు అన్నారు. జనవరి 4వ తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అంగన్వాడీ కేంద్రం కోడ్ నెంబర్ 48 నందు ఈ ప్రోగ్రామును సర్పంచ్ భవాని మధు పూర్ణచందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాజు, కోలా సీతయ్య నాయుడు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతులు కుటుంబాలను పరామర్శించిన బండారు శ్రీనివాస్



రావులపాలెం/ఆలమూరు, మేజర్ న్యూస్ : ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. అల్లూరి బాసియ్య పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులు అల్లూరి సత్యనారాయణ తదితరులను పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన గార్లపాటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులైన ఆనందరావు, మురళి, గోపి లను బండారు శ్రీనివాస్ పరామర్శించారు. శ్రీనివాస్ వెంట జనసేన పార్టీ నాయకులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్ నారాయణ, బాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు కట్టలేదని విద్యార్థులను వేధిస్తే కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం

- ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు చేస్తుంది
- స్వర్గీయ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తే ఉపేక్షించేది లేదని, వారికి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేస్తుందని రాష్ట్రకార్మికశాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం జూనియర్ కళాశాలలో స్వర్గీయ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించిన మంత్రి సుభాష్ అనంతరం జరిగిన సభలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఆచరణలో అమలు చేస్తున్నామని, మాట మీద నిలబడే మంచి ప్రభుత్వం మీ ప్రభుత్వమని పేర్కొన్నారు.

శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రారంభించిన స్వర్గీయ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను రామచంద్రపురం జూనియర్ కళాశాలలో మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1 లక్ష 48 వేల 419 మంది విద్యార్థులకు ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల హాజరు పెంచేందుకు, మంచి ఫలితాలు సాధించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు కలిసి భోజనాలు చేయడం ద్వారా వారిలో ఐక్యమత్యం బలపడుతుందన్నారు. ఈ పథకానికి ప్రస్తుతం రూ. 27.39 కోట్లు ఖర్చు చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లు ఖర్చు చేయ నున్నట్టు ప్రకటించారు. విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని, జూన్ నాటికి 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తామని ప్రకటించారు. వచ్చే విద్యాసంవత్సరంలోగా మెగా డీస్సీ నియామకాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. విద్యను మించిన సంపద మరొకటి లేదని, ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు.దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, కష్టపడి చదివి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి, అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అఖిల, కూటమి నాయకులు, అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో ఉన్న భవిత సెంటర్లో జనవరి 4వ తేదీ శనివారం బ్రెయిలీ లిపి సృష్టికర్త అయిన లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పెదపోలు వెంకట రాముడు లూయిస్ బ్రెయిలీ యొక్క గొప్పతనం గూర్చి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అలాగే ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ భవిత సెంటర్లో ఉన్న ఉపాధ్యాయుల కృషిని కొనియాడడం జరిగింది. భవిత సెంటర్స్ టీచర్స్ శాంతి, నాగమణి లూయిస్ బ్రెయిలీ ఆవిష్కరణల వల్ల చూపు లేని వారు ఎందరో గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత స్థానాలు నిర్వహించారని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ స్వీట్లు పంచి పెట్టడం జరిగింది.


## ఉప్పలపాటి సత్తిరాజును పరామర్శించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఉసులమర్రు గ్రామంలో పెరవలి మండలం లైన్స్ క్లబ్ నెంబర్ ఉప్పలపాటి సత్తిరాజు మాతృమూర్తి శ్రీమతి ఉప్పలపాటి రామలక్ష్మి మరణించిన సంగతి తెలుసుకున్న మంత్రి దుర్గేష్ జనవరి 4వ తేదీ శనివారం ఉసులుమర్రు గ్రామానికి వచ్చి ఉప్పలపాటి సత్తిరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్. ఈ కార్యక్రమంలో ఉసులుమర్రు నాయకులు పడాల శ్రీనివాస్, పుల్లా ఆది శేఖర్, జన్ని చిన్న బ్రహ్మన్న, జాస్తి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణా ధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.73,150/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.38,813/-లు, కేశఖండన ద్వారా రూ.1960/-, తులాభారం ద్వారా రూ.300/- లడ్డూ ప్రసాదాలద్వారారూ.14,520/-మొత్తం రూ.1,28,743/-లు స్వామి వారికి ఆదా యం రావడం జరిగిందని తెలిపారు. వేదపండితులు స్వామివారినిపుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయ ణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచా ర్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఇప్పటివరకు పదో తరగతి వరకు నిర్వహించే వారిని ఈరోజు నుండి జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా ఈ భోజన పథకం వర్తిస్తుందని దీనికి ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానగుణం గల వ్యక్తుల పేర్లు ఏదైనా మంచి పథకాలకు పేర్లు పెట్టినట్లయితే వారిలోని మంచితనం మీరందరూ కూడా గ్రహించి రేపు పెద్దయిన తర్వాత మీరు కూడా దయ, కరుణ గుణాలతో పదిమందికి సహాయం చేస్తారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని డొక్కా సీతమ్మ బ్రిటిష్ పాలకుల కాలంలో రాజోలు గన్నవరం గోదావరి తీర ప్రాంతంలో పడవలపై ప్రయాణించే వారికి భోజనం వసతి కల్పించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అటువంటి డొక్కా సీతమ్మ పేరు ఇప్పటినుండి మధ్యాహ్న భోజన పథకం కి నామకరణం చేయడం జరిగిందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన పేరులు తప్ప ఎవరి పేర్లు పథకాలకు పెట్టడం చేతకాలేదని ఆయన ఎద్దేవా చేశారు. జూనియర్ కళాశాల లోపల సిమెంట్ రోడ్డు వేయించడానికి నిధులు కేటాయిస్తున్నానని మీరు కోరినట్టుగా కళాశాల ప్రాంగణంలో ఆడిటోరియం ఎంపీపీ అత్తులూరి నాగబాబు వారి తండ్రి పేరిట నిర్మిస్తానని హామీ ఇచ్చారని ఆడిటోరియం కూడా తొందరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. మీరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, హై స్కూల్ హెడ్ మాస్టర్ ఏవీఎస్ రంగారావు, ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ రాంబాబు, అధ్యాపకులు ఎం వి ఎస్ సుబ్బలక్ష్మి, పి వి ఎస్ ప్రసాదరావు, ఎస్ సింహాచలం జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సామర్లకోటలో ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ మెడికల్ క్యాంపు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ విప్పర్తి కొండలరావు మాట్లాడుతూ . ఆదివారం కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించబడుతున్న మెడికల్ క్యాంపుకు విజన్ హాస్పిటల్ డాక్టర్ ఎన్ మహెూన్నత్ జనరల్ అండ్ దయాబెటిక్ స్పెషలిస్టు విచ్చేయుచున్నారని అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ మాధురి విచ్చేయుచున్నారు బీపీ షుగర్ తో పాటు కంటి పరీక్షలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. సామర్లకోట పట్టణ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అలాగే వాకర్స్ కమిటీ సభ్యులు గ్రౌండ్ వాకర్స్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని వారిని కోరారు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సంఘంలో సభ్యత్వం కూడా నమోదు చేయించుకోవడానికి సిద్ధపడి రావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ సైపుల్లా జాయింట్ సెక్రెటరీ నక్క శ్రీనివాసరావు సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం

- 5 లీ. సారాయి స్వాధీనం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి. అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధి లోని పెద్దాపురంలో సారాయి తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, 5లీ. నాటు సారాయి స్వాధీనం చేసుకుని, నిందితు లను రిమాండుకు తరలించినట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడుకు అదనపు టోల్ టాక్స్‌ను ఖండించిన లారీ ఓనర్స్ & వర్కర్స్ అసోసియేషన్



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు గ్రామన్ బ్రిడ్జి వద్ద ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్‌చే నిర్వహించు టోల్ ప్లాజాలో టోల్ టాక్స్ కాకుండా అధిక లోడుకు అదనపు టోల్ టాక్స్ వసూలు చేయడంతో లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ అసోసియేషన్ మరియు బోట్స్ మాన్ సొసైటీ సభ్యులు గ్రామన్ టోల్ ప్లాజా వద్దకు చేరుకుని వివరణ అడగగా దానికి సంబంధించి ప్రభుత్వ జీవో నెంబర్ 38 / 2023 ఉందని దానికి అనుగుణంగా వసూలు చేస్తున్నామని మేనేజర్ వివరణ ఇచ్చారు. కానీ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ఇసుక రవాణాకు అది అధిక భారం అవుతుందని దాని ద్వారా రాజమండ్రి వైపుకు వెళ్తున్న ఇసుక ప్రజలపై అధిక భారం పడి ఉచిత ఇసుక విధానం పై ప్రభావం పడుతుందని వివరించారు. ఈ క్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది లారీ డ్రైవర్ల పై దురుసుగా ప్రవర్తించి డ్రైవర్ పై చేయి చేసుకోవడంతో అక్కడ ఘర్షణ వాతావరణ ఏర్పడింది. ఇది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఏఈ తో మాట్లాడి ఉచిత ఇసుక వాహనాలకు అధిక టోల్ టాక్స్ ను రద్దు చేయాలని, వాహన డ్రైవర్లకు భద్రత కల్పించాలని లారీ యాజమాన్యాలు చేస్తున్న డిమాండ్లను ఏఈకి వివరించారు. సంబంధిత మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి విషయాన్ని ఫోన్ ద్వారా తెలియజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి పూర్తి వివరాలు అధికారుల నుంచి తీసుకుని ఉచిత ఇసుక ప్రయాణించు వాహనాలకు అధిక టోల్ టాక్స్ రద్దుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో లారీ యాజమాన్యాలు మద్దతుగా వచ్చిన బోట్స్ మెన్స్ సొసైటీ సభ్యులు అక్కడ నుంచి వెనుతిరి గారు. సమస్య పరిష్కారానికి కృషిచేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూర్పనేని చిన్ని, కొవ్వూరు ఎంపిపి కాకర్ల నారాయుడు సమస్య పరిష్కారానికి కృషి చేశారు.

## సైబర్ క్రైమ్‌పై ప్రజలకు అవగాహన



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డిఎస్‌పి డి.శ్రీహరిరాజు సూచనలతో సిఐ టి.క్రాంతికుమార్ పర్యవేక్షణలో ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎస్సై వి.మౌనిక పెద్దాపురంలో స్థానిక ఆర్టీసి బస్ కాంప్లెక్స్‌లో ప్రయాణీకులకు, బస్‌లో జరుగుతున్న దొంగతనాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే యువత లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, యువత మంచిమార్గంలో నడుచుకోవాలని ఎస్సై మౌనిక సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పాదయాత్రలో లోకేష్ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు - ఎంపీ హరీష్

- దూరప్రాంత విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకుని "మిడ్ డే మీల్స్"
- ఇంటర్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం - ఎమ్మెల్యే సత్యానందరావు







**రావులపాలెం, మేజర్ న్యూస్ :** దూర ప్రాంత విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన (మిడ్ డే మీల్స్) పథకం తీసుకొచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ పథకానికి రూ.1,854 కోట్లు ఖర్చు అవుతుందని, కేంద్రం రూ.422 కోట్లు భరిస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబునాయుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఈ పథకాన్ని రద్దు చేసిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని తిరిగి అమలులోకి తెచ్చారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారని మన ప్రాంతానికి చెందిన సీతమ్మ పేరు పెట్టడం గర్వ కారణమని సత్యానందరావు అన్నారు.

పాదయాత్రలో లోకేష్ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు : ఎంపీ హరీష్ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్న సమయంలో నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. విద్యా శాఖామంత్రిగా నారా లోకేష్ తన శాఖలో సమూల సంస్కరణలు తీసుకొస్తున్నారు అన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కుడుపూడి శ్రీనివాస్, కె.వి.సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, సతీష్ రాజు, పెచ్చెట్టి చిన్నారావు, బులి కొండా రెడ్డి, చిన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం




**సామర్లకోట,మేజర్‌న్యూస్:** ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ సందర్భంగా శనివారం సామర్లకోట భవిత సెంటర్ నందు అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కాకినాడ డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ బ్రెయిలీ దినోత్స వం అనేది అందులు మరియు కంటి చూపు లోపం గల మానవులు పూర్తిగా కమ్యూనికేట్ చేయడానికి మరియు చేసుకోవడానికి ఈ బ్రెయిలీ భాష ఉపయోగపడుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, సామర్లకోట మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య,పీ పుల్లయ్య మరియు భవిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం




**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో 5వ తేదీ అనగాఆదివారం పెరవలి మండలంలోని 33/11 కె.వి పెరవలి విద్యుత్ ఉపకేంద్రం నందు ఖండవల్లి ఫీడెర్ లైన్ల మరమత్తులు నిమిత్తం, ఖండవల్లి గ్రామమునకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆపరేషన్ నిడదవోలు వారు తెలియజేశారు.కావున వినియోగదారులు అందరూ సహకరించ వలసిందిగా ఆయన కోరారు.

## అంధుల జీవితాలలో వెలుగులు నింపిన బ్రెయిలీ



పిఠాపురం, మేజర్ న్యూస్ : బ్రెయిలీ లిపి ద్వారా అంధుల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని వక్తలు అన్నారు. బ్రెయిలీ 216వ జయంతి సందర్భంగా పిఠాపురం స్థానిక భవిత కేంద్రంలో భవిత విద్యార్థిని విద్యార్థుల మధ్య బెయిలీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఓబిఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రమేష్ అధ్యక్షత వహించగా... పిఠాపురం మండల విద్యాశాఖ అధికారులు కె. శ్యాంబాబు, కే.టి. నారాయణదాసు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఫ్రెంచ్ విద్యావేత్త, బ్రెయిలీ లిపి సృష్టికర్త, అంధుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని, అందులో జీవితాలలో వెలుగు నింపారని కొనియాడారు. దృష్టిలోపం గల విద్యార్థులకు సమగ్రశిక్ష అందిస్తున్న సదుపాయాలు, సౌకర్యాల గురించి కే. టి నారాయణ దాసు వివరించారు. మరో ఉపాధ్యాయులు పి. సత్యమోహన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు లూయిస్ బ్రెయిలీను ఆదర్శంగా తీసుకోవాలని, అన్నారు. మున్సిపల్ స్కూల్లో పనిచేస్తున్న అంధ ఉపాధ్యాయుడు తల్లాచారిని సన్మానించారు. ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, భవిత విద్యార్థులు, భవిత ఐఇ ఆర్పిలు బండి రాజకుమార్, కె. ప్రసూనా తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా 472 జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకాన్ని టిడిపి మండల పుట్టి రమేష్ బాబు శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కళాశాల విద్యార్థుల కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, మునుపెన్నడూ లేనివిధంగా కళాశాల విద్యార్థులకు భోజన పథకం ఏర్పాటు చేయటం హర్షణీయం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్స భద్రమ్మ, విద్యా కమిటీ చైర్మన్ బాలరాజ్, పిజ్జా కమిటీ చైర్మన్ కనితి ఆదినారాయణ, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం,
5 జనవరి 2025
4

# సరస్వతి విద్యానికేతన్‌లో కరాటే టెస్ట్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపాలపురంలో సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ శనివారం నిర్వహించారు. ఇందు వివిధ విభాగాలలో 10మందికి వైట్ బెల్ట్స్, 13మంది ఎల్లో బెల్ట్ మొత్తం 23మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ సత్య మహాలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్‌గా సత్య మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ సీనియర్ మాస్టర్ సత్యశ్రీ, స్కూల్ యాజమాన్యం, కరాటే మాస్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎంపీ, ఎమ్మెల్యే చేతులు మీదుగా జిల్లా కాలేజీ టీచర్స్ అసోసియేషన్ కేలండర్ ఆవిష్కరణ



రావులపాలెం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెం నందు గవర్నమెంట్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు చేతులు మీదుగా శనివారం రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ స్థానిక జిల్లా సెక్రటరీ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెం కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ బీపీ నర్సారెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ పి.పి. చంద్రబోస్, రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, అధ్యాపకులు హరిబాబు, రమేష్ బాబు, రాజేంద్ర, శ్రీనివాస్, యువరాజ్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత సాయంతో వ్యవసాయంలో ముందడుగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం






**– వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి**
**– కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట**
**– ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** సాంకేతికత సాయంతో వ్యవసాయంలో ముందడుగు వేసి రైతులకు అండగా నిలబడటమే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొలంపిలుస్తోంది కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో సాంకేతికత మెలకువలు నేర్పి వ్యవసాయంలో రైతులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.డ్రోన్ లను ఉపయోగించి రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయానికి 43,403.33 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు.రైతులకు ఉపయోకరంగా ఉండేందుకు భూసార పరీక్షలకు రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం అమలు కోసం రూ.11.3 కోట్ల బడ్జెట్ ఇవ్వడం జరిగిందని సత్యానందరావు తెలిపారు.**ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు పరిశీలించిన ఎమ్మెల్యే..**పొలం పిలుస్తోంది కార్యక్రమ ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ ఎరువులతో పండిన ఉత్పత్తులను ఎమ్మెల్యే సత్యానందరావు పరిశీలించారు. సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు పంటలు ఆరోగ్యానికి మంచిదని అందుకు సేంద్రియ కషాయాలు, ఎరువులతో సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు.వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ రామారావు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు రాయితీలు సదుపాయాలను వివరించారు. తమ సిబ్బంది అన్ని వేళల అందుబాటులో ఉంటారని రైతులు వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్‌డీఓ శ్రీకర్, తసీల్దార్ ముక్తేశ్వరావు, ఏఓ మీనా, కె.వి.సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, వంటిపల్లి పాపారావు, జక్కంపూడి వెంకటస్వామి, అయిన విల్లి సత్తిబాబు, చవల జగన్నాధం, యర్రంశెట్టి సుబ్బలక్ష్మి నాగేశ్వరావు, మిరియాలు రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ హెూమ్ వార్షికోత్సవ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ





**సామర్లకోట,మేజర్‌న్యూస్:** సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ ఏరియాలో ఉన్న హ్యాపీ హెూమ్ రెండో వార్షికోత్సవ సందర్భంగా పేద మహిళలకు వృద్ధులకు వస్త్రాల పంపిణీ చేపట్టారు. శనివారం సాయంత్రం హ్యాపీ హెూమ్ ప్రొప్రేటర్ కరణం ఏడుకొండలు చేతుల మీదుగా పేద వృద్ధులకు మహిళలకు వస్త్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా పేదలకు వితంతువులకు వృద్ధులకు చీరలు దుప్పట్లు పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు గతంలో పెద్దాపురంలో ఆరు సంవత్సరాలు పంపిణీ చేయగా సామర్లకోటలో హ్యాపీ హెూం స్థాపించి రెండో వార్షికోత్సవ సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా హ్యాపీ హెూం వార్షికోత్సవం పరిష్కరించుకుని ఖాతాదారులకు ప్రతి వస్తువు మీద డిస్కౌంట్తో ఇస్తున్నట్లు తెలిపారు. పురుషులకు బ్రాండెడ్ దుస్తులు అదే విధంగా మహిళలకు ఇంటిల్లిపాది ఉపయోగపడే గృహ అవసరాలకు సంబంధించిన వస్తు సామాగ్రి అంతా డిస్కౌంట్ మీద అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు టి నాగమణి కరణం సత్యవేణి అధిక సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

## ముక్కామల రైతుల ఆధ్వర్యంలో జీవ ఎరువుల తయారీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో జీవఎరువులు( బయో కల్చర్స్ ) రైతులసమక్షంలో తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 మంది స్థానిక రైతులు హాజరవడం జరిగింది. ముక్కామల, పెరవలి, ఖండవల్లి, మల్లేశ్వరం, ఏపీ సిఎన్ఎఫ్ స్టాపు హాజరవ్వడం జరిగింది. అలాగే జిల్లా జేపీఈ రామకృష్ణ వచ్చి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మోడల్ మేకర్ ఉమామహేశ్వరరావు తన అనుభవాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కామల యూనిట్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వీరుళ్ళమ్మ తల్లి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రానున్న సంక్రాంతి మూడు రోజులు అత్యంత వైభవంగా జరుగు అనపర్తి గ్రామదేవత శ్రీ వీరులమ్మ తల్లి జాతర ఉత్సవాల సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్ ను శనివారం కర్ణాటక పౌల్ట్రీ ఫెడరేషన్ వైస్ చైర్మన్, భారత ఆహార సంస్థ( ఎఫ్. సి. ఐ) సభ్యులు సత్తి త్రినాధ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. శుక్రవారం రోజున గ్రామ దేవతకు అనపర్తి పరిసర గ్రామ మహిళలు వేల సంఖ్యలో విచ్చేసి హరిద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధి మేడపాటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతర నిర్వహణలో భాగంగా ఈనెల 13వ తేదీ సోమవారం అమ్మవారిని స్వర్ణ రజిత వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేయడం జరుగుతుందని, అదేరోజు అమ్మవారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 14వ తేదీ మంగళవారం రాత్రి జాతర. 15, 16, 17 తేదీలలో తీర్థ మహెూత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవ పేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ దృశ్య దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రెడ్డి బాబు షో రూమ్ అధినేత యువ వ్యాపారవేత్త ద్వారంపూడి సూరారెడ్డి, మేడపాటి శివశంకర్ రెడ్డి, సత్తిరామారెడ్డి, గంధం వెంకటరమణ, మల్లిడి ప్రతాపరెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూద క్రీడలు ఆడితే కఠిన చర్యలు తప్పవు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట పరిధిలో శనివారం వరకు 220 మంది పాత జూదరుల మీద బైండోవర్ కేసులు నమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లు వారి వద్ద సత్ప్రవర్తన కొరకు ప్రొడ్యూస్ చేసిన జగ్గంపేట సర్కిల్ లోని జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి పోలీసులు. జూద క్రీడలు వద్దు – సాంప్రదాయ క్రీడలు ముద్దు అశ్లీల నృత్యాలు వద్దు – సాంస్కృతిక కార్యక్రమాలు ముద్దు అంటూ జగ్గంపేట సర్కిల్ పరిధిలోని గ్రామాలలో ఎటువంటి కోడి పందాలు, పొట్టేలు పందాలు,పందుల పందాలు, గుండాటలు, పేకాట లు, బొమ్మా బొరుసు, క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, కోత బంతి , ఎత్తు లాటలు లాంటి ఎటువంటి జూదము లాడిన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిస్తూ శనివారం రెవెన్యూ పోలీస్ టీమ్లు గండేపల్లి ,ఎన్‌టి రాజపురం శివారులోని అనుమాన కోడిపందాలు ప్రాంతాలను విజిట్ చేయడం జరిగింది. జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు జగ్గంపేట మండలంలో 56 మందిబీ కిర్లంపూడి మండలంలో79 మందిబీ గండేపల్లి మండలం లో 85 మంది బీ టోటల్ 220 మంది ఇప్పటివరకు బైండ్ ఓవర్ చేయడం జరిగింది.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, రామవరం గ్రామంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వగృహం నందు ది గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి క్యాలెండర్ ను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ది గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, గొల్లల మామిడాడ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవితలో లూయిస్ బ్రెయిలి జయంతి




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ స్కూల్ నందు శనివారం భవిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అంధుల జీవితాలలో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె.చౌదరి పాల్గొని మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు సమగ్ర శిక్ష అందిస్తున్న సదుపయాలు, సౌకర్యాల గురించి వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చంద్రమాంపల్లి హైస్కూలు ఐఇడిఎస్ఎస్ టీచర్ భవాని బ్రెయిలీ గొప్పదనం వివరించారు. స్పెషల్ ఎడ్యుకేటర్ దుర్గాప్రసాద్, భవిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఆనందరావులు లూయిస్ బ్రెయిలీ గురించి, భవితలో అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం భవితలో చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులు 25 మందికి హాట్ బాక్స్‌లు ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది, విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### టీవి5 రిపోర్టర్ సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ టీవీ5 న్యూస్ ఛానల్ రిపోర్టర్ సుధాకర్, పంచాయితీ అశోక్ తండ్రి వడ్డీ అరుణ్ కుమార్ ఇటీవల మృతి చెందడంతో శనివారం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు బండారు రాజా పరామర్శించారు. సుధాకర్ ను తండ్రి అరుణ్ కుమార్ మృతి పట్ల వివరాలను తెలుసుకొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జై గణేష్ ఆలయాన్ని దర్శించిన సినీ దర్శకుడు చంద్ర మహేష్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ దర్శకుడు చంద్ర మహేష్ పిఠాపురంలో గల జై గణేష్ ఆలయాన్ని దర్శించుకున్నారు. పిఠాపురంలో వరుస సినిమా షూటింగ్స్ నిర్విరామంగా జరుగుతున్నాయి. గత నెల చేబ్రోలు గ్రామంలోని రామాలయంలో ఘనంగా "పిఠాపురంలో అలా మొదలైంది" చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. అప్పటి నుండి నియోజకవర్గంలో పలు చోట్ల షూటింగ్ చేసున్నారు చిత్ర సిబ్బంది. ఇదే తరుణంలో చిత్ర దర్శకుడు చంద్ర మహేష్ పిఠాపురం నియోజకవర్గంలోని పలు ఆలయాలను దర్శించారు. అదే విధంగా శనివారం పిఠాపురం పట్టణంలో కోటగుమ్మం సెంటర్లో వున్న జై గణేష్ స్వామి ఆలయాన్ని సినీ దర్శకుడు చంద్ర మహేష్ దర్శించారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామి వారి విశిష్టతను తెలిపి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శకుడు చంద్ర మహేష్ వెంట మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు, జనసేన నాయకుడు డా. బి.ఎన్.రాజు, మురళీ తదితరులున్నారు.

# తరగతి గదిలోనే దేశ రాష్ట్ర భవిష్యత్తు

**– పలు కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొండబాబు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** దాన గుణం, సేవ నిరతి గల డొక్కా సీతమ్మ గారు అనేక మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణా అని, దేశ రాష్ట్ర భవిష్యత్తుకు పునాది తరగతి గదిలోనే ఏర్పడుతుందని నేడు ఆమె పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథక కార్యక్రమాన్ని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శనివారం పి.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పి.ఆర్. ఒకేషనల్ కళాశాల మరియు ఎఎస్‌డి ఉమెన్స్ జూనియర్ కళాశాల నందు ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సమూలంగా ప్రక్షాళన చేయడం జరుగుతుందని, విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా కాకుండా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, 2014 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి 2019 వరకు కొనసాగిస్తే, ఆ తదుపరి వైసిపి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేసి విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, నేడు కూటమి ప్రభుత్వం జూనియర్ కళాశాలల నందు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, కాకినాడ జిల్లాలో 17 కళాశాలలో సుమారు 10 వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, దాన గుణం సేవ నిరతి గల డొక్కా సీతమ్మ అనేక మంది అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణాని ఆమె పేరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణలో తీసుకురావడం జరిగిందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ ఎం.తిరుపతి రెడ్డి, జ్యోతుల రాంబాబు, సిహెచ్.నారాయణమూర్తి రాజు, అధ్యాపక సిబ్బంది మరియు నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బొబ్బిలి గోవిందు, తాజుద్దీన్, చింతలపూడి రవి, గోపిశెట్టి బోరయ్య, మనోహర్ గుప్తా, రెడ్డనం సత్తిబాబు, కళాశాల ఆధ్యాత్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలతో ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలను తయారు చేస్తున్నాం

**– మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన బోధన పద్ధతులు**
**– బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో ప్రారం భించిన డొక్కా సీత మ్మ మధ్యాహ్న భోజన పథకం**
**– శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు – విద్యార్థులతో కలిసి భోజనం చేసిన శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ విద్యాసంస్థలతో ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలను తయారు చేస్తున్నామని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత డొక్కా సీతమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడం వల్ల వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా చూడడం జరుగు తుందన్నారు. ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు విద్యార్థు లకు భోజనం వడ్డించి, అనంతరం విద్యార్థులతో భోజనం చేశారు. నిరుపేదల కడుపు ను నింపిన డొక్క సీతమ్మ వారి పేరు పాఠశాలల్లో , జూనియర్ కళా శాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి డొక్క సీతమ్మ భోజనం పథకంగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియ జేశారు. విద్యార్థులకు మధ్యా హ్న భోజనం పథకం ద్వారా ఆర్థికంగా వారి కుటుంబాలకు ఎంతో లబ్ధి చేకూరు తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి జూనియర్ కాలేజీ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరులు శాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్య వాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్స్ గారపాటి సతీష్ కుమార్, లెక్చరర్లు ఎస్.సత్యనారాయణ కంఠమణి రామకృష్ణ, మాజీ మున్సి పల్ చైర్మన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుంది



**– కడియం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తాం.**
**– రు. 1 కోటి 85 రూపాయలతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేసిన..**
**– మంత్రి కందుల దుర్గేష్ – ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి**

**కడియం, మేజర్ న్యూస్ :** అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేస్తుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం కడియం మండలం కడియపులంక గ్రామం జాతీయ రహదారి కాల్వ గట్టు నుంచి ఏటి గట్టు వరకు రు. 1 కోటి 85 లక్షలతో నూతనంగా నిర్మించబోయే ఒక కిలోమీటరు నిడివి గల నూతన రహదారిని మంత్రి కందుల దుర్గేష్ స్థానిక శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరితో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సమర్థవంతమైన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పేద ప్రజల సంక్షేమన్ని కాంక్షిస్తూ పనిచేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆశీస్సులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతలు ప్రభుత్వం అనేందుకు ఇది ఒక చక్కని ఉదాహరణని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. తద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రహదారులు మంచిగా రూపుదిద్దుకుంటున్న అన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్క రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకపోవడం వలన అనేక వాహనాలు ప్రయాణకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. తదుపరి నిధులు రాగానే పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణ అభివృద్ధిని చేపట్టడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి టూరిజం నుండి నిధులను కూడా అందించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చి చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా, నేడు గ్రామీణ ప్రాంతాలు అభివృద్దే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ముందుకు వెళుతుందన్నారు. ఈరోజు ఏటిగట్టు నుంచి నేషనల్ హైవే వరకు రు. 1 కోటి 85 లక్షలతో నూతన సిసి రహదారికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఈరోజు బొమ్మూరులో 1 కోటి 50 లక్షల రూపాయలతో వివిధ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. దోసాలమ్మ రహదారిని కూడా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఆర్థికపరమైన కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సకాలంలో చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జూన్ నెల నాటికి ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం, రైతుబంధు కార్యక్రమాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. కడియం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కందులు దుర్గేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. రమేష్, పంచాయతీరాజ్.. డిఈ.. ఏ. రవి, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, వై ఎస్ ఎంపిపి వెలుగుబంటి రఘురామ్, స్థానిక నాయకులు మార్గాని సత్యనారాయణ, గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు, పుల్లా రామారావు, అధికారులు పాల్గొన్నారు.